# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. **<u>తేదీ.07.05.2025.</u>**

**<u>భారత స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ అల్లూరి సీతారామ రాజు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన నగర అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత, ఐ.పి.ఎస్ గారు</u>**

భారత దేశం స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని తీసుకువచ్చి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన శ్రీ అల్లూరి సీతారామ రాజు గారి 101వ వర్ధంతి సందర్భంగా ది.**<u>07.05.2025</u>**వ తేదీన జిల్లా పోలీస్ కమీషనర్ గారి కార్యాలయం నందు ఇన్ ఛార్జ్ పోలీసు కమిషనర్ శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాటి ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్ గారు అల్లూరి సీతారామ రాజు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అల్లూరి సీతారామరాజు గారి 101వ వర్ధంతి సందర్భముగా ఈరోజు జిల్లా పోలీసు కమీషనర్ గారి కార్యాలయములో ఇన్ ఛార్జ్ పోలీసు కమిషనర్ శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాటి ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్ గారు శ్రీ అల్లూరి సీతారామరాజు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భముగా డి.సి.పి గారు మాట్లాడుతూ...

భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. రంపా తిరుగుబాటు ప్రారంబించి, బ్రిటిష్ పోలీసు స్టేషన్లపై దాడులు చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకునే వ్యూహాన్ని ఆయన పాటించి రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసిన సీతారామరాజు... తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు.

ఈ రోజు, మే 7న ఆయన వీర మరణం జరిగింది. ఇది ఒక్క మన్యం ప్రాంతానికి మాత్రమే కాదు, మొత్తం దేశానికి గర్వకారణం. అల్లూరి గారు చూపిన ధైర్యం, దేశభక్తి మరియు ప్రజల కోసం పోరాడే తత్వం ఈ తరం యువతకు ఎంతో అవసరం.

పోలీసు వ్యవస్థలో పనిచేసే ప్రతి ఒక్కరు అల్లూరి గారి సేవా తత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించి, వారి హక్కులను కాపాడే విధంగా పనిచేయాలి. మన పని కేవలం నిబంధనలు అమలు చేయడమే కాదు, న్యాయాన్ని నిలబెట్టడం కూడా. అల్లూరి గారి జీవితం ఈ విషయాన్ని మనకు చక్కగా నిరూపించింది.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.  శ్రీమతి కె. జి. వి. సరిత ఐ. పి. ఎస్. గారు, ఎ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని శ్రీ అల్లూరి సీతారామ రాజు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగింది.

***